**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 31.12.2018.**

# <u>పదవీవిరమణ పొందిన పోలీసు సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు</u>

విజయవాడ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య పాలనలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి పదవీవిరమణ పొందిన 1) సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్‌లో విధులు నిర్వహిస్తున్న శ్రీ హెచ్.ఎస్.శామ్యూల్ (ఆర్.ఎస్.ఐ-6200), 2) సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న శ్రీ కె.బాబు రావు (హెచ్.సి-1641) మరియు 3) సూర్యారావు పేట పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న శ్రీ వై.ఎస్.నారాయణ (పిసి-1498)లకు వీడ్కోళ్ళ అభినందన సభను ది.31.12.2018న నిర్వహించడం జరిగింది.

పోలీస్ కమిషనర్ కార్యాలయం నందు నిర్వహించిన ఈ అభినందన సభలో పదవీ విరమణ పొందిన **శ్రీ హెచ్.ఎస్.శామ్యూల్ (ఆర్.ఎస్.ఐ-6200), శ్రీ కె.బాబు రావు (హెచ్.సి-1641) మరియు శ్రీ వై.ఎస్.నారాయణ (పి.సి-1498)లను** పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు పూలమాలతో సన్మానించి, సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించినందుకు అభినందించి వారికి పెంక్షన్ బెనిఫిట్స్ అందజేయడం జరిగింది.

వీడ్కోళ్ళ అభినందన కార్యక్రమంలో విజయవాడ నగర క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్, అడ్మిన్ ఏడిసిపి శ్రీ శ్రీనివాస్, సిటీ స్పెషల్ బ్రాంచ్ ఏసిపి శ్రీ ఎస్.రమేష్ బాబు మరియు పదవీవిరమణ చేసిన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులు, సహచర ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

-- xx --